# <u>పత్రికా ప్రకటన</u>

తేది.29.06.2018.

## యాక్టివా బైకును వాడి 5 సెల్‌ఫోన్ స్నాచింగ్‌లకు పాల్పడిన ఐదుగురు నిందితుల అరెస్ట్

***వారి వద్ద నుండి 4 కేసుల్లో సుమారు రూ.40 వేలు విలువ చేసే 5 సెల్‌ఫోన్‌లు మరియు యాక్టీవా బైకు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు స్నాచింగ్‌కు పాల్పడే నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.29.06.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, గవర్నర్‌పేట, ఎన్.టి.ఆర్ కాంప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఐదుగురు వ్యక్తులు విజయవాడ నగరంలో వన్‌టౌన్, టూటౌన్, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో రాత్రి సమయాలలో యాక్టివ బైకుపై వెళ్ళి ఒంటరిగా ఫోన్ మాట్లాడుకుంటూ వెళ్ళు వ్యక్తులను టార్గెట్ చేసుకుని వారి పక్కగా వెళ్ళి వారి చేతులోని ఫోన్‌లను స్నాచింగ్‌కు చేసుకుని వెళ్ళినట్లు వెల్లడి కావడం జరిగింది. ఈ నేపథ్యంలో ఐదుగురిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించిన యాక్టీవా బైకును మరియు చోరీసొత్తు అయిన సుమారు రూ.40 వేలు విలువ చేసే 5 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ చిట్టినగర్‌కు చెందిన 19 సం॥ల నుండి 25 సం॥ల మధ్య వయస్సు గల ఐదుగురు వ్యక్తులు ఒక ప్రాంతానికి చెందిన వారు. వీరు ఐదుగురు స్నేహితులు, వీరు వివిధ రకాల కూలిపనులు చేసుకుంటారు, ఈ ఐదుగురు చెడువ్యసనాలకు అలవాటుపడి, పనిచేయగా వచ్చిన సంపాదన వీరి వ్యసనాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలలో రాత్రి సమయాలలో యాక్టివ బైకుపై వెళ్ళి ఒంటరిగా ఫోన్ మాట్లాడుకుంటూ వెళ్ళు వ్యక్తులను టార్గెట్ చేసుకుని వారి పక్కగా వెళ్ళి వారి చేతులోని ఫోన్‌లను స్నాచింగ్‌కు చేసుకుని పారిపోతారు. ఈ క్రమంలో ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మొత్తం -4 కేసుల్లో 5 సెల్‌ఫోన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడటం జరిగింది. జరిగిన సెల్‌ఫోన్ దొంగతనాలకు సంబంధించి వన్‌టౌన్, టూటౌన్, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి ఆ కేసులను అప్పగించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది29.06.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం విజయవాడ గవర్నర్‌పేట వద్ద అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించిన యాక్టీవా బైకును మరియు చోరీసొత్తు అయిన సుమారు రూ.40 వేలు విలువ చేసే 5 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--